నేడు ప్రజావాణి

కేపీహెచ్‌బీకాలనీ, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి): జీహెచ్‌ఎంసీ కూకట్‌పల్లి జోనల్ కార్యాలయంతో పాటు కూకట్‌పల్లి, మూసాపేట్ సర్కిల్ కార్యాలయాల్లో సోమవారం ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు. జీహెచ్‌ఎంసీకి సంబంధించిన రోడ్లు, ఫుట్‌పాత్ ఆక్రమణలు, అక్రమ నిర్మాణాలు, పారిశుధ్యం, దోమల బెడద, వీధిదీపాలు, ఇతర ఏ సమస్యలు ఉన్నా జడ్సీ, డీసీలకు రాతపూర్వకంగా ఫిర్యాదు చేయవచ్చని వారు తెలిపారు. ఆయా కార్యాలయాల్లో జరిగే ప్రజావాణిలో డిప్యూటీ కమిషనర్లు, జోనల్ కమిషనర్‌తో పాటు సంబంధిత అధికారులు అందుబాటులో ఉంటారని వారు చెప్పారు.



పార్టీ నాయకులతో కలిసి సంబరాల్లో పాల్గొన్న జెరిపేటి జైపాల్

కాంగ్రెస్ ప్రభుత్వ రెండేళ్ల సంబరాలు

హైదర్‌నగర్, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ పాలన రెండేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆదివారం హైదర్‌నగర్ నాయకులు సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ జెరిపేటి జైపాల్ కేక్ కట్ చేసి సీఎం రేవంత్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆల్విన్ కాలనీ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు మారెళ్ల శ్రీనివాస్ రావు తదితరులు పాల్గొన్నారు.



అయ్యప్పస్వామి మహాపడిపూజలో పాల్గొన్న ఎమ్మెల్యే గాంధీ

ఘనంగా అయ్యప్పస్వామి మహాపడిపూజ

హైదర్‌నగర్, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి): వివేకానందనగర్ డివిజన్ వెంకటేశ్వరనగర్‌లోని బాపూజీ స్కూల్స్ చైర్మన్ ప్రభాకర్‌రావు ఆధ్వర్యంలో ఆదివారం అయ్యప్పస్వామి మహాపడిపూజ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే గాంధీ హాజరై పూజలు చేశారు. ఈ సందర్భంగా అయ్యప్పభక్తులు ఆలపించిన గీతాలు విశేషంగా అలరించాయి. కార్యక్రమంలో నాయకులు లింగయ్య, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

క్రీడల్లోనూ పోటీతత్వం ఉండాలి



కార్యక్రమంలో పాల్గొన్న బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కుమార్‌యాదవ్

హైదర్‌నగర్, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి): క్రీడలు మానసిక స్థైర్యాన్ని పెంచుతాయని బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కుమార్‌యాదవ్ అన్నారు. ఆదివారం వివేకానందనగర్ డివిజన్‌లోని ఉదయ్ మాస్టర్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి మార్షల్ ఆర్ట్స్, కరాటే పోటీలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా కుమార్‌యాదవ్ మాట్లాడుతూ.. మార్షల్ ఆర్ట్స్, కరాటే క్రీడలు మానసిక ధైర్యాన్ని నింపుతాయన్నారు. కరాటే ఆత్మరక్షణకు ఉపయోగపడుతుందన్నారు. విద్యార్థులు క్రీడల్లోనూ పోటీ తత్వాన్ని అలవర్చుకొని శారీరక, మానసిక ఉల్లాసాన్ని పెంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్లు, మార్షల్ ఆర్ట్స్ మాస్టర్లు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



యోగాసనాలు వేయిస్తున్న రఘురాం

ఆరోగ్యమే మహాభాగ్యం

● యోగాచార్యులు రఘురాం

కేపీహెచ్‌బీకాలనీ, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి): ఆరోగ్యమే మహాభాగ్యమని యోగాచార్యులు రఘురాం అన్నారు. వేదాశ్రమం ఫౌండేషన్ ఆధ్వర్యంలో కేపీహెచ్‌బీ మూడోఫేజ్ వాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయ ప్రాంగణంలో వారం రోజులుగా ఉచిత ధ్యాన, యోగా శిక్షణా తరగతులు నిర్వహించారు. ఈ తరగతులు ఆదివారంతో ముగిశాయి. ఈ సందర్భంగా యోగాచార్యులు రఘురాం మాట్లాడుతూ, ఆధ్యాత్మికంతో పాటు ఆరోగ్యంపై ప్రతి ఒక్కరూ దృష్టి సారించాలన్నారు. ఆసనాలు, మెళకువలను క్రమం తప్పకుండా పాటిస్తే మంచి ప్రయోజనం ఉంటుందన్నారు. రోజూ ఉదయం, సాయంత్రం రెండు బ్యాచ్‌లు శిక్షణ ఇచ్చామని గుర్తు చేశారు. సహకారం అందించిన బిల్లకంటి శ్రీనివాసులు, కుట్ర వెంకటరమణకు ఆ సంస్థ కార్యదర్శి రాజేష్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

ఉచిత వైద్య శిబిరానికి స్పందన



వైద్య పరీక్షలు చేయించుకుంటున్న స్థానికులు

అల్లాపూర్, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి): అల్లాపూర్ డివిజన్ గాయత్రి నగర్‌లోని 'రాక్ గార్డెన్' పార్కులో ఆదివారం వెస్టిన్ హాస్పిటల్ వైద్యులు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఆస్పత్రి వైద్యుడు డా. విశాల్ వైద్య శిబిరంలో పాల్గొన్న వారికి బీపీ, షుగర్, ఇతర పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆరోగ్యం కాపాడుకోవడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. సుమారు 100మందికి పైగానే ప్రజలు వైద్య శిబిరంలో పాల్గొన్నట్టు నిర్వాహకులు తెలిపారు.

చికెన్ వ్యర్థాలను అక్రమంగా తరలిస్తున్న వాహనం సీజ్


అల్లాపూర్, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి): జీహెచ్‌ఎంసీ నిబంధనల ప్రకారం చికెన్ వ్యర్థాలను వాటి నిర్వహణ కేంద్రాలకు తరలించాల్సి ఉంది. అయితే కొందరు వ్యర్థాలను ఏపీలోని చేపల చెరువులకు తరలిస్తూ అక్రమాలకు పాల్పడుతున్నారని జీహెచ్‌ఎంసీ వెటర్నరీ అధికారులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. అధికారులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు ఓ వాహనాన్ని సీజ్ చేసి కేసు నమోదు చేశారు.

సర్కిళ్లపై స్పష్టత కరువు

● విలీన ప్రక్రియపై అధికారుల్లో సైతం సందేహాలు

● స్థానిక అధికారుల అభిప్రాయం తీసుకోని జీహెచ్ఎంసీ

● సర్కిల్స్ పెంపు పద్ధతి ప్రకారం ఉండాలంటున్న ప్రజలు



ఐదు సర్కిళ్లతో ఉన్న జీహెచ్‌ఎంసీ కూకట్‌పల్లి జోన్ మ్యాప్

కేపీహెచ్‌బీకాలనీ, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి): జీహెచ్‌ఎంసీలో గ్రేటర్ శివారు కార్పొరేషన్లు, మున్సిపాలిటీల విలీన ప్రక్రియపై సందేహాలకు సమాధానాలు లేవు. ఒకేసారి సర్కిల్స్ ఏర్పాటు, కొత్త డివిజన్ల ఖరారు చేయడంతోనే సమస్య అంతా అని కూకట్‌పల్లి జోనల్‌కు చెందిన అధికారులు చెబుతున్నారు. ఇప్పటికే ఐదు సర్కిళ్లతో కూకట్‌పల్లి, కుత్బుల్లాపూర్, శేరిలింగంపల్లి, మల్కాజిగిరి ఎమ్మెల్యేలను సమన్వయం చేసుకుంటూ నెట్టుకొస్తున్నారు. తాజాగా కొత్తగా వచ్చి చేరిన మేడ్చల్ మున్సిపాలిటీతో మేడ్చల్ ఎమ్మెల్యే, బొల్లారం మున్సిపాలిటీతో పటాన్‌చెరు ఎమ్మెల్యేలను కలుపుకొని వెళ్లాల్సిన అవసరం ఉంది. సర్కిల్స్ పెంచడం అవసరమే కానీ ఒక పద్ధతి ప్రకారం చేయాలని ప్రజలు అంటున్నారు. అయితే హడావుడి నిర్ణయాలతో అధికారులకు ఏం చేయాలో పాలుపోవడం లేదు. విలీన ప్రక్రియలో కూకట్‌పల్లి, మూసాపేట్, కుత్బుల్లాపూర్, గాజులరామారం, అల్వాల్ సర్కిల్స్ అధికారులు లీడ్ తీసుకున్నారు. అయితే జీహెచ్‌ఎంసీ నుంచి వచ్చిన ఆదేశాల మేరకు మాత్రమే సంబంధిత కార్పొరేషన్, మున్సిపాలిటీల రికార్డులను స్వాధీనం చేసుకున్నారు తప్ప తదుపరి ఏం జరుగుతుందో తెలియని పరిస్థితి నెలకొందని ఓ సర్కిల్ ఉన్నతాధికారి తెలిపారు.

ప్రజాప్రతినిధులతో చర్చలేవి?

కూకట్‌పల్లి, కుత్బుల్లాపూర్, మేడ్చల్ నియోజకవర్గాల పరిధిలో ఉన్న కార్పొరేషన్, మున్సిపాలిటీలను మాత్రమే తీసుకొని ఉంటే బాగుండేదని అధికారులు అభిప్రాయపడుతున్నారు. శేరిలింగంపల్లికి దగ్గరలో ఉన్న పటాన్‌చెరు నియోజకవర్గంలోకి వచ్చే బొల్లారం మున్సిపాలిటీని కూకట్‌పల్లి జోన్‌కు ఇవ్వడం ఏంటని చర్చించుకుంటున్నారు. ఇప్పటికే మేడ్చల్ మున్సిపాలిటీ వచ్చిన నేపథ్యంలో తూంకుంట మున్సిపాలిటీని కలిపి బొల్లారం తొలగిస్తే బాగుంటుందని అభిప్రాయపడుతున్నారు. దీనివల్ల రెండు నియోకవర్గాలు పూర్తిస్థాయిలో, మరో రెండు పాక్షికంగా ఉంటాయని చెబుతున్నారు. స్థానిక అధికారుల అభిప్రాయం, ప్రజాప్రతినిధులతో చర్చలు లేకుండా ఇష్టానుసారంగా నోటిఫికేషన్ ఇవ్వడంతోనే సమస్య జఠిలమవుతుందని చెబుతున్నారు. సర్కిల్స్ పెంపు, డివిజన్ల ఖరారు విషయంలోనూ సంబంధిత సర్కిల్ డిప్యూటీ కమిషనర్‌ను కాదని టౌన్‌ప్లానింగ్ అధికారులతో సీజీజీ (సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్) చేపట్టింది. దీంతో మనకు చెప్పకుండా వారు చేసిన దాంట్లో మనం వేలు పెట్టడం ఎందుకులే అని డీసీలు సైతం మౌనంగానే ముందుకు సాగుతున్నారు. జీహెచ్‌ఎంసీ ప్రధాన కార్యాలయం నుంచి వచ్చే ఆదేశాలు పాటించడం తప్ప ఏం జరుగుతుందో తమకు తెలియదని అంటున్నారు.

డివిజన్లపై రాని స్పష్టత..

కూకట్‌పల్లి సర్కిల్‌లో ఒక్కో డివిజన్‌ను రెండుగా విభజించాలని ఆదేశించడంతో ఇప్పటికే ఆరు ఉండగా కొత్త మరో ఆరు డివిజన్లకు పేర్లు కూడా ప్రతిపాదించారు. ఇదే సమయంలో కుత్బుల్లార్‌పూర్ సర్కిల్‌లో నాలుగు డివిజన్ల కాస్త ఎనిమిది చేసినా వాటికి పేర్లు సూచించకుండానే ప్రధాన కార్యాలయానికి నివేదించారు. కొన్నిచోట్ల అధికారులు చొరవ తీసుకొని చిక్కులు లేకుండా ప్రయత్నిస్తుంటే మరికొన్ని సర్కిల్స్‌లో మాత్రం నామ్‌కే వాస్తే అన్నట్లు వారు ఏం అడిగితే ఆ వివరాలు ఇస్తున్నారు. కూకట్‌పల్లి జోన్‌లో కలిపిన నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్‌ను నాలుగు డివిజన్లుగా కేటాయించారు. వీటిలో ప్రగతినగర్, బాచుపల్లి, నిజాంపేట్ పేర్లు ప్రతిపాదించగా.. నిజాంపేట్‌లో మరో డివిజన్‌కు పేరు పెట్టలేదని తెలిసింది. ఇక దుండిగల్, కొంపల్లి మున్సిపాలిటీల్లో ఒక్కొక్క డివిజన్ చేయాలా? ఆ రెండు మున్సిపాలిటీలను కలిపి మూడు డివిజన్లు చేయాలా అన్న దానిపై స్పష్టత లేదు. మళ్లీ నోటిఫికేషన్ ఇస్తే తప్ప రెండు మున్సిపాలిటీలను విలీనం చేసి ఆ తర్వాత డివిజన్ల కసరత్తు జరుగుతుందని, లేదంటే ఒక్క డివిజన్ ఉన్నా ఎప్పటిలాగే దానికి ఒక సర్కిల్ ఏర్పాటు చేయడం తప్పదని అధికారులు అంటున్నారు. ఇక గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీలో వార్డుల ఏర్పాటుపై కూడా అధికారులు తర్జనభర్జన పడుతున్నట్లు తెలిసింది.

మహాధర్నాకు తరలిన బీజేపీ శ్రేణులు



ధర్నాకు తరలివెళ్తున్న బీజేపీ నాయకులు, కార్యకర్తలు

కూకట్‌పల్లి, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడం లేదని కూకట్‌పల్లి డివిజన్ బీజేపీ అధ్యక్షుడు బాలుయాదవ్ అన్నారు. ఆదివారం బీజేపీ ఆధ్వర్యంలో ఇందిరాచౌక్‌లో నిర్వహించిన ధర్నా కార్యక్రమానికి కూకట్‌పల్లి డివిజన్ పాపిరెడ్డికాలనీ నుంచి పార్టీ శ్రేణులు తరలివెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహిళలకు రూ.2500, ఆడబిడ్డల పెళ్లికి తులం బంగారం, పింఛన్ రూ.4వేలకు పెంపు వంటి హామీలు ఎప్పుడు అమలు చేస్తారని ప్రశ్నించారు. కార్యక్రమంలో కిసాన్ మోర్చా అధ్యక్షుడు మహేందర్‌రెడ్డి, ఎస్సీ మోర్చా అధ్యక్షుడు కుమార్, బీజేవైఎం అధ్యక్షుడు రవికుమార్ యాదవ్, ప్రశాంత్, కవిత, రజని, శ్రీకాంత్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

బ్రెయిన్‌డెడ్ వ్యక్తి అవయవాలు దానం



చింత మధుసూదన్(ఫైల్)

మన్సూరాబాద్, డిసెంబరు 7(ఆంధ్రజ్యోతి): బ్రెయిన్‌డెడ్ అయిన వ్యక్తి అవయవాలు దానం చేసి ఆదర్శంగా నిలిచింది ఓ కుటుంబం. వివరాల్లోకి వెళితే.. సూర్యాపేట జిల్లా పిన్నాయిపల్లి గ్రామానికి చెందిన చింత చిన్ననర్సయ్య, సైదమ్మ దంపతుల రెండో కుమారుడు చింత మధుసూదన్(35)కు భార్య జ్యోతి, కుమార్తె, ఇద్దరు కుమారులు ఉన్నారు. బతుకుదెరువు కోసం భార్యాపిల్లలతో నగరంలోని లక్డీకపూల్‌లో నివాసముంటూ వాచ్‌మన్‌గా పనిచేస్తున్నాడు. మధుసూదన్ కుమారులిద్దరూ యాదాద్రి- భువనగిరి జిల్లా పోచంపల్లి మండలం దేశ్‌ముఖ్ గ్రామంలోని మహాత్మాజ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలో విద్యనభ్యసిస్తున్నారు. చిన్నకుమారుడికి జ్వరం వచ్చిందని పాఠశాల ప్రిన్సిపాల్ గురువారం మధుసూదన్‌కు ఫోన్ చేయగా వెంటనే కుమారుడిని చూసేందుకు బయల్దేరాడు. ఈ క్రమంలో అబ్దుల్లాపూర్‌మెట్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడగా అదేరోజు కామినేని ఆస్పత్రికి చికిత్స నిమిత్తం తీసుకువచ్చారు. తలకు తీవ్రంగా గాయాలై బ్రెయిన్‌డెడ్ కావడంతో మధుసూదన్ ఆదివారం ఉదయం మృతిచెందారు. వైద్యబృందం అవయవదానంపై కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించగా వారు సుముఖత తెలపడంతో మధుసూదన్ కాలేయం, కిడ్నీలు, కంటి కార్నియాలు దానం చేశారు.


జీవో నంబర్ 137ను రద్దు చేయాలి

తెలంగాణ లెదర్ ఆర్టిజన్స్ కోఆపరేటివ్ సొసైటీ అధ్యక్షుడు పల్లెల వీరస్వామి



అంబేడ్కర్ విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేస్తున్న తెలంగాణ లెదర్ ఆర్టిజన్స్ కోఆపరేటివ్ సొసైటీ నేతలు

కవాడిగూడ, డిసెంబరు 7(ఆంధ్రజ్యోతి): జీవో నంబర్ 137ను వెంటనే రద్దు చేయాలని తెలంగాణ లెదర్ ఆర్టిజన్స్ కోఆపరేటివ్ సొసైటీ అధ్యక్షుడు పల్లెల వీరస్వామి, కార్యదర్శి ములుగు రాజు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రభుత్వం తెలంగాణ లెదర్ ఇండస్ట్రీ ప్రమోషన్ ఆఫ్ కార్పొరేషన్‌లో గల 43ఎకరాల భూముల్లో 3.21 ఎకరాలను పెట్రోల్ బంకులకు 33 సంవత్సరాల పాటు లీజుకు ఇస్తున్నామని జీవో నంబరు 137ను ప్రభుత్వం తీసుకువచ్చిందని ఈ జీవో వల్ల మాదిగ సామాజిక వర్గానికి తీరని అన్యాయం జరుగుతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం లోయర్ ట్యాంక్‌బండ్‌లోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహం వద్ద జీవో నంబర్ 137ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ నిరసన ప్రదర్శన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 5.16 ఎకరాలలో యూనిట్ మాల్, యాభై అంతస్తులలో వాణిజ్య సముదాయాలకు మాల్ నిర్మించబోతున్నామని ప్రభుత్వం ప్రకటించిందని ఈ మాల్‌లో లెదర్ ఉత్పత్తుల కోసం వాణిజ్య సముదాయాన్ని కేటాయిస్తామని ఎక్కడా పేర్కొనలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి కార్పొరేట్ వాణిజ్య సముదాయాల ఏర్పాటును వెంటనే నిలిపివేయాలి లేదా మాకు అందులో యాభై శాతం వాటా కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రస్తుత లిడ్‌క్యాప్‌ను తెలంగాణ లెదర్ ఇండస్ట్రీస్ ప్రమోషన్ ఆఫ్ కార్పొరేషన్‌గా పునరుద్ధరించాలని చైర్మన్, డైరెక్టర్లను నియమించాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో ఉపాధ్యక్షులు రవీందర్, మొగిలి, కొండయ్య, రాంబాబు, ఓంప్రకాష్, రమేష్, జాన్ సతీష్, రాజు, శ్యాం పాల్గొన్నారు.



పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న ఏలే లక్ష్మణ్, బి.నర్సింగ్‌రావు తదితరులు

కవిత్వం సాహిత్య కళారూపకం

● ప్రముఖ సినీ దర్శకుడు బి.నర్సింగ్‌రావు

బర్కత్‌పుర, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి): ఆనాడు నాటకం కళారూపకంగా నిలబడగా నేడు కవిత్వం సాహిత్య కళారూపకంగా నిలబడుతుందని ప్రముఖ సినీ దర్శకుడు బి.నర్సింగ్‌రావు అన్నారు. సాహిత్యంలో కవిత్వం భాగమైనప్పుడు నిగూఢత లేకపోతే అది నిలబడలేదన్నారు. ఆదివారం రాత్రి బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో పసునూరు శ్రీధర్‌బాబు రచించిన ఏకాంతం ఒక అతిథి కవిత పుస్తకాన్ని ప్రముఖ చిత్రకారుడు ఏలే లక్ష్మణ్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బి.నర్సింగ్‌రావు మాట్లాడుతూ, కవిత్వం ఒక వ్యసనం వంటిదని, అందులో దిగిన వారు బయటకు రావడం కష్టమన్నారు. కళాత్మకమైన విలువలు తెలిసిన కవి శ్రీధర్‌బాబు అని కొనియాడారు. తెలుగులో కవిత్వం రాసేవారు చాలా మంది ఉన్నారని, వారు బయటి ప్రపంచాన్ని పట్టించుకోరని అన్నారు. తెలంగాణ అస్తిత్వ దోరణిలో వస్తున్న కవితలో శ్రీధర్‌బాబుది డిఫరెంట్ దోరణి అని భిన్నమైన శైలిలో కవిత్వాన్ని అందిస్తున్నారని అన్నారు. ప్రముఖ చిత్రకారుడు ఏలే లక్ష్మణ్ మాట్లాడుతూ, అద్భుతమైన కవిత్వాన్ని సమాజానికి అందించారని అన్నారు. ప్రొఫెసర్ పిల్లలమర్రి రాములు మాట్లాడుతూ, న్యాయవాదిగా కొనసాగడం ఇష్టం లేక రచనలపై ఆసక్తితో జర్నలిజంలోకి శ్రీధర్‌బాబు అడుగుపెట్టారని అన్నారు. కార్యక్రమంలో రచయిత్రి విమల, రచయిత సిద్ధార్థ, కవి ప్రసాదమూర్తి, పసునూరు శ్రీధర్‌బాబు తదితరులు పాల్గొన్నారు.



దుప్పట్లు పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ నర్సింహయాదవ్

దుప్పట్ల పంపిణీ

కూకట్‌పల్లి, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి): పేదలకు సేవ చేయడం అదృష్టంగా భావించాలని, వారికి దేవుడు ఎప్పుడూ అండగా ఉంటూ మంచి చేస్తారని కార్పొరేటర్ ముద్దం నర్సింహయాదవ్ అన్నారు. ఆదివారం ఓల్డ్ బోయినపల్లిలోని హస్మత్‌పేటలో కింగ్ ఆఫ్ కింగ్స్ మినిస్ట్రీ ఫౌండర్ డాక్టర్ అందే సుధాకర్ ఆధ్వర్యంలో 200 మంది అంధులకు, దివ్యాంగులకు దుప్పట్లు, బియ్యం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సాయం చేయడం ఎంతో తృప్తినిస్తుందన్నారు.

కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు

కేపీహెచ్‌బీకాలనీ, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు (కిలో, రూపాయల్లో) ఇలా ఉన్నాయి. టమాటా 29, వంకాయ 23, బెండకాయ 55, పచ్చిమిర్చి 45, బజ్జిమిర్చి 55, కాకరకాయ 31, బీరకాయ 38, క్యాబేజీ 19, బీన్స్ 50, క్యారెట్ 40, గోబిపువ్వు 30, దొండకాయ 28, చిక్కుడు కాయ 35, గోరుచిక్కుడు 45, బీట్‌రూట్ 25, క్యాప్సికం 55, ఆలుగడ్డ 23, కీర 16, దోసకాయ 25, సొరకాయ 20, పొట్లకాయ 20, కంద 40, ఉల్లిపొరక 35, ఉల్లిగడ్డ 20, మామిడికాయ 15-20, అరటికాయ 8-10, చామగడ్డ 26, ముల్లంగి 6-8, చిలగడదుంప 40, గుమ్మడికాయ 40, నిమ్మకాయలు 12-16, మునగకాయలు 20-24, పచ్చిబఠాణి 80, బొప్పాయి 40, పుట్టగొడుగులు 45, ఎండుమిర్చి 200, అల్లం 100, వెల్లుల్లి 160, చింతపండు 180, పండుమిర్చి 80, ఉసిరి 80, కరివేపాకు 100, పర్వల్ రూ.65, పల్లికాయ 70, లోబా 40, ఆ కాకరకాయ 105. పైన పేర్కొన్న ధరలు సోమవారం ఉదయం 9.30గంటల వరకు అందుబాటులో ఉంటాయి.

చెత్తశుద్ధి ఏదీ..?

చెత్త సమస్యను పరిష్కరిస్తాం

బాలానగర్‌లోని వినాయకనగర్, రాజుకాలనీ, కల్యాణ్‌నగర్‌లో కొందరు రోడ్ల పక్కనే చెత్తను వేస్తున్నట్టు తెలిసింది. చెత్త డంపింగ్ పాయింట్‌లను వెంటనే తొలగించాలని ఇటీవలే కూకట్‌పల్లి డీసీ గంగాధర్‌కు వినతిపత్రం అందించాం. కాలనీ రోడ్లపైన చెత్త పారవేయకుండా శాశ్వత పరిష్కారం కోసం కృషి చేస్తున్నాం.

- ఆవుల రవీందర్‌రెడ్డి, బాలానగర్ కార్పొరేటర్



కూకట్‌పల్లిలోని ప్రకాశ్‌నగర్‌లో..



కూకట్‌పల్లిలోని వడ్డెపల్లి ఎన్‌క్లేవ్ ఎదురుగా ఉన్న నాలా పక్కన ఉన్న చెత్త కుప్పలు



బాలానగర్‌లోని రాజుకాలనీలో రోడ్డు పక్కన పేరుకుపోయిన చెత్త కుప్పలు



వినాయకనగర్ ప్రధాన రోడ్డులో ఉన్న చెత్తకుప్పలు

● కూకట్‌పల్లిలో రోడ్లపైనే చెత్తకుప్పలు

● దుర్గంధంతో ప్రజల అవస్థలు

● పట్టించుకోని అధికార యంత్రాంగం

కూకట్‌పల్లి, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లిలో పలు ప్రధాన రహదారులు డంపింగ్ యార్డును తలపిస్తున్నాయి. కూకట్‌పల్లి నియోజకవర్గంలోని కూకట్‌పల్లి, బాలానగర్, ఓల్డుబోయినపల్లి, ఫతేనగర్‌లోని పలు ప్రాంతాల్లో స్థానికులు రోడ్లపైనే చెత్తను పారవేయడంతో కుప్పలుతెప్పలుగా పేరుకుపోతోంది. అయినప్పటికీ అధికారులు, సిబ్బంది పట్టించుకోవడం లేదని స్థానికులు వాపోతున్నారు. ఆ రహదారులపై వెళ్లాంటే ముక్కు మూసుకోవాల్సిందేనని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా తయారైంది. ఇంటింటికి వచ్చి చెత్త సేకరించే ఆటో ట్రాలీలు ఉన్నప్పటికీ ప్రజలు రోడ్లపైనే చెత్తను వేస్తున్నారు.

కూకట్‌పల్లిలో..

కూకట్‌పల్లి డివిజన్ పరిధిలోని చాలా రహదారుల్లో ఎక్కడపడితే అక్కడ చెత్త కుప్పలు దర్శనమిస్తున్నాయి. నల్లచెరువు ప్రధానరోడ్డులోని దేవినగర్‌కు వెళ్లే రహదారిలో, ఆస్‌బెస్టాస్‌కాలనీ, పాపిరెడ్డినగర్, పాపారాయుడునగర్‌లో ఎటూ చూసిన చెత్త కుప్పలు కనబడుతున్నాయి. అలాగే వడ్డెపల్లి ఎన్‌క్లేవ్ ఎదురుగా ఉన్న నాలా వద్ద సీసీ కెమెరా బిగించడంతో కొంతమార్పు వచ్చినా.. చెత్తను వేయడం మాత్రం పూర్తిగా మానలేదు. ప్రకాశ్‌నగర్‌లో చేపలు అమ్మే దారిలోనూ ఇదే పరిస్థితి. రోడ్డు పక్కనే చెత్తను వేయడంతో వీధికుక్కలు అక్కడే తిష్ట వేస్తున్నాయి.

బాలానగర్‌లో..

బాలానగర్‌లోని డీమార్టు నుంచి బాలానగర్ బ్రిడ్జివైపు వెళ్లే ప్రధాన రహదారి, బాలానగర్ ప్రధాన రోడ్డుతో పాటు రాజు కాలనీ, వినాయకనగర్, కల్యాణ్‌నగర్‌లో రోడ్డు పక్కనే చెత్త వేస్తున్నారు. ఆ దారిలో వెళ్లాంటే ముక్కు మూసుకుని వెళ్లాల్సి వస్తోందని సమస్యను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

నిలిచిన బస్సులు.. పెరిగిన ఇబ్బందులు

- బీహెచ్ఈఎల్ టౌన్‌షిప్‌కు ఆర్టీసీ సర్వీసులు బంద్
- గతంలో వందలాది బస్సులతో సందడి వాతావరణం
- నేడు అలంకారప్రాయంగా మారిన బస్టాండ్
- మూత పడిన బస్‌పాస్ కౌంటర్
- అవస్థలు పడుతున్న స్థానికులు
- బస్సు సర్వీసులు పునరుద్ధరించాలని విజ్ఞప్తి


బీహెచ్ఈఎల్ టౌన్‌షిప్‌లోని ప్రధాన బస్టాండ్


మూతపడ్డ బస్‌పాస్ కౌంటర్

ఖైల్‌కాలనీ, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి): ప్రజా రవాణా వ్యవస్థలో మార్పులు తీసుకువస్తూ మారుమూల ప్రాంతాలకు సైతం రవాణా సౌకర్యం కల్పిస్తున్న ఆర్టీసీ లక్షలాది మంది ప్రయాణించే ప్రాంతాలను విస్మరించింది. నగర శివారులో అతిపెద్ద కాలనీల్లో ఒకటిగా గుర్తింపు పొందిన వాటిలో బీహెచ్ఈఎల్ టౌన్‌షిప్ ఒకటి. సంగారెడ్డి జిల్లా సరిహద్దుల్లో హైదరాబాద్ ముఖద్వారం వద్ద ఉన్న కాలనీకి గతంలో ప్రతీరోజు ఉదయం 5గంటల నుంచి రాత్రి 11గంటల వరకు వందకు పైగా ఆర్టీసీ బస్సులు రాకపోకలు సాగించేవి. బీహెచ్ఈఎల్ టౌన్‌షిప్ నుంచి కోఠి, దిల్‌షుక్‌నగర్, చార్మినార్, మేడ్చల్, మెహదీపట్నంకు ప్రతీరోజు బస్సుల రాకపోకలు సాగేవి. అలాగే నగరం నుంచి వచ్చే బస్సులు బీహెచ్ఈఎల్ టౌన్‌షిప్ నుంచి ఎల్ఐజీకాలనీ, రామచంద్రాపురం మీదుగా పటాన్‌చెరు వెళ్లేవి. అయితే ప్రస్తుతం బస్సుల రాకపోకలు పూర్తిగా నిలిచిపోవడంతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. కరోనా సమయంలో బస్సుల రాకపోకలు నిలిచిపోగా అనంతరం శివారు ప్రాంతాలకు బస్సుల రాకపోకలు పునరుద్ధరించారు. బీహెచ్ఈఎల్ టౌన్‌షిప్‌లోకి కూడా ఆర్టీసీ బస్సుల రాకపోకలు జరిగాయి. రానురాను బస్సుల ట్రిప్పులను తగ్గించిన ఆర్టీసీ యాజమాన్యం నేడు పూర్తిగా నిలిపివేయడంతో టౌన్‌షిప్‌తో పాటు శివారు కాలనీల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

నిత్యం ప్రయాణికులతో రద్దీ..

సంక్రాంతి, శివరాత్రి, దసరా పండుగలు వచ్చాయంటే కాలనీలో బస్టాండ్ ప్రయాణికులతో కిటకిటలాడేది. సువిశాలమైన ప్రాంగణం, వందల బస్సులను నిలుపుకునే విధంగా ఉన్న సౌకర్యం, వివిధ జిల్లాకు వెళ్లే బస్సులతో ప్రధాన బస్టాండ్ సందడిగా ఉండేది. రెండు తెలుగు రాష్ట్రాలకు ఇక్కడి నుంచి రోజూ 100 బస్సులు వెళ్లేవి. పండుగలప్పుడు అదనంగా దాదాపు 500 బస్సులు దూరప్రాంతాలకు వెళ్లేవి. అయితే భెల్ యాజమాన్యం బస్సుల రాకపోకలను నిలువరించడం, బస్సులను నిలిపే ప్రాంతాలను తొలగించడంతో జిల్లాలకు వెళ్లే ప్రయాణికులు అశోక్‌నగర్, చందానగర్‌కు వెళ్లి బస్సులు ఎక్కుతున్నారు.

మూతపడ్డ బస్‌పాస్ కౌంటర్..

రోజూ వందలాది మంది విద్యార్థులు, ఉద్యోగులు కాలనీ నుంచి నగరానికి వెళ్లేవారు. ఇక్కడి డిమాండ్‌కు తగ్గట్టుగా ఆర్టీసీ బస్‌పాస్ కౌంటర్‌ను సైతం ఏర్పాటు చేసింది. దీంతో పాఠశాలలు, కాలేజీలకు వెళ్లే విద్యార్థులు ఇక్కడి కౌంటర్‌లో పాసులు తీసుకునేవారు. ఆ సౌకర్యాన్ని సైతం తీసివేయడంతో ఇప్పుడు పటాన్‌చెరు, లింగంపల్లిలోని కౌంటర్లకు వెళ్లాల్సివస్తోంది. ఈ సమస్యలపై స్థానికులు పలుమార్లు ప్రజాప్రతినిధులకు విన్నవించుకున్నప్పటికీ ఫలితం లేకుండా పోయింది. బీహెచ్ఈఎల్ టౌన్‌షిప్ నుంచి బస్సుల రాకపోకలను తిరిగి ప్రారంభించాలని విద్యార్థులు, ఉద్యోగులు, కాలనీవాసులు కోరుతున్నారు. బస్‌పాస్ కౌంటర్‌ను తిరిగి తెరవడంతో పాటు జిల్లా బస్సులను సైతం ప్రారంభించాలని కోరుతున్నారు. ప్రధాన కాలనీకి బస్సులు నడపకపోవంపై వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఆర్టీసీ ఉన్నతాధికారులు స్పందించి బీహెచ్ఈఎల్ టౌన్‌షిప్‌కు బస్సు సర్వీసులను పునరుద్ధరించాలని కోరుతున్నారు.


బస్టాండ్ ఆవరణలో నిలిపిన బస్సులు(ఫైల్)

ఆటోలే దిక్కు..

నగరంలోని వివిధ డిపోలకు చెందిన బస్సులు ప్రతీరోజు ఉదయం నుంచి అర్ధరాత్రి వరకు లింగంపల్లి మీదుగా బీహెచ్ఈఎల్ టౌన్‌షిప్ నుంచి ఎల్ఐజీ, రామచంద్రాపురం నుంచి పటాన్‌చెరుకు బస్సులు వెళ్లేవి. దీంతో కేవలం టౌన్‌షిప్ వాసులే కాకుండా ఎల్ఐజీకాలనీ, రామచంద్రాపురం వెళ్లేవారికి సైతం రవాణా సౌకర్యం ఉండేది. అయితే టౌన్‌షిప్‌కు బస్సుల రాకపోకలు నిలిచిపోవడంతో ఇక్కడి ప్రజలు ఆటోలను ఆశ్రయించడంతో వారి దోపిడీ మొదలైంది. ఎల్ఐజీకాలనీ, రామచంద్రాపురం వాసులు రవాణా సౌకర్యం లేక ఆటోల్లో లింగంపల్లి, అశోక్‌నగర్ వరకు వచ్చి ఆర్టీసీ బస్సులు ఎక్కుతున్నారు.


సెమినార్‌లో పాల్గొన్న ప్రతినిధులు

నిథమ్‌లో జాతీయ సెమినార్

రాయదుర్గం, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి): గచ్చిబౌలిలోని నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టూరిజం అండ్ హాస్పిటాలిటీ మేనేజ్‌మెంట్(నిథమ్), తెలంగాణ లైబ్రరీ అసోసియేషన్ సహకారంతో ఎమర్జింగ్ టెక్నాలజీస్ అండ్ ఫ్యూచర్ లైబ్రరీస్ జాతీయ సెమినార్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రఖ్యాత లైబ్రరీ నిపుణులు, విద్యావేత్తలు, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు. ముఖ్య అతిథిగా ప్రొఫెసర్ బాలకిష్టారెడ్డి హాజరై మారుతున్న టెక్నాలజీకి అనుగుణంగా గ్రంథాలయాల్లో సేవలు అందించాలని, తెలంగాణ ఉన్నత విద్యాశాఖ మార్కెట్ డిమాండ్‌కు అనుగుణంగా కరికులం మార్చాలన్నారు. కార్యక్రమంలో పలువురు విద్యావేత్తలు, విద్యార్థులు పాల్గొన్నారు.


పార్టీ నాయకులతో కలిసి సంబరాల్లో పాల్గొన్న ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ జెరిపేటి జైపాల్

కాంగ్రెస్ రెండేళ్ల పాలన సంబరాలు

హైదర్‌నగర్, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ పాలన రెండేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆదివారం హైదర్‌నగర్ నాయకులు సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ జెరిపేటి జైపాల్ కేక్ కట్ చేసి సీఎం రేవంత్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆల్విన్ కాలనీ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు మారెళ్ల శ్రీనివాస్‌రావు తదితరులు పాల్గొన్నారు.


స్వామివారి కల్యాణం జరిపిస్తున్న అర్చకులు

ఘనంగా రాధామాధవ కల్యాణోత్సవం

ఖైల్‌కాలనీ, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి): బీహెచ్ఈఎల్ టౌన్‌షిప్‌లోని వెంకటేశ్వర-యోగేశ్వర స్వామి దేవస్థానం దశావతార మండపంలో హరిహర గానసభ ఆధ్వర్యంలో రాధామాధవ కల్యాణం ఘనంగా నిర్వహించారు. సుగంధ పుష్పాలంకరణలో ఏర్పాటు చేసిన మండపంలో రుక్మిణీ సమేత మురళీకృష్ణ ఉత్సవ విగ్రహాలను ఏర్పాటు చేసి పూజలు చేశారు. విఘ్నేశ్వర పూజ, గోపూజ, వసంత మాధవ కలశపూజ, అభిషేకం జరిగాయి. గాన సభ కన్వీనర్ చిదంబరం, పలువురు భాగవతార్‌ల భజన సాంప్రదాయ పద్ధతిలో రుక్మిణీ కల్యాణాన్ని కనుల పండువగా నిర్వహించారు. అనంతరం ఆంజనేయ ఉత్సవం జరిగింది.



ఈశ్వరాచారి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

ఈశ్వరాచారికి నివాళి

గచ్చిబౌలి, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి విశ్వకర్మ స్వర్ణకారుల సంఘం ఆధ్వర్యంలో సాయి ఈశ్వరాచారికి నివాళులర్పించారు. లింగంపల్లి రైల్వేస్టేషన్ సమీపంలోని జయశంకర్ విగ్రహం వద్ద ఈశ్వరాచారి చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర బీసీ ఐక్య వేదిక అధ్యక్షుడు రామచంద్రయాదవ్ మాట్లాడుతూ.. బీసీలంతా ఐకమత్యంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. కలిసికట్టుగా హక్కుల సాధన, సమస్యల పరిష్కారానికి కృషిచేయాలన్నారు. ఎవరూ ఆత్మహత్యలు చేసుకోవద్దని, పోరాడి సాధించుకుందామన్నారు. కార్యక్రమంలో గోపిచారి, రాజేష్‌చారి, రవీంద్రచారి, ప్రకాశ్, అశోక్, సాయిలు, రజక సంఘం శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అయ్యప్పస్వామి మహాపడిపూజ

హైదర్‌నగర్, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి): వివేకానందనగర్ డివిజన్ వెంకటేశ్వరనగర్‌లోని బాపూజీ స్కూల్స్ చైర్మన్ ప్రభాకర్‌రావు ఆధ్వర్యంలో ఆదివారం అయ్యప్పస్వామి మహాపడిపూజ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే గాంధీ హాజరై పూజలు చేశారు. ఈ సందర్భంగా అయ్యప్పభక్తులు ఆలపించిన గీతాలు విశేషంగా అలరించాయి. కార్యక్రమంలో నాయకులు లింగయ్య, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న ఏలే లక్ష్మణ్, బి.నర్సింగ్‌రావు తదితరులు

కవిత్వం సాహిత్య కళారూపకం

- ప్రముఖ సినీ దర్శకుడు బి.నర్సింగ్‌రావు

బర్కత్‌పుర, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి): ఆనాడు నాటకం కళారూపకంగా నిలబడగా నేడు కవిత్వం సాహిత్య కళారూపకంగా నిలబడుతుందని ప్రముఖ సినీ దర్శకుడు బి.నర్సింగ్‌రావు అన్నారు. సాహిత్యంలో కవిత్వం భాగమైనప్పుడు నిగూఢత లేకపోతే అది నిలబడలేదన్నారు. ఆదివారం రాత్రి బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో పసునూరు శ్రీధర్‌బాబు రచించిన ఏకాంతం ఒక అతిథి కవిత పుస్తకాన్ని ప్రముఖ చిత్రకారుడు ఏలే లక్ష్మణ్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బి.నర్సింగ్‌రావు మాట్లాడుతూ, కవిత్వం ఒక వ్యసనం వంటిదని, అందులో దిగిన వారు బయటకు రావడం కష్టమన్నారు. కళాత్మకమైన విలువలు తెలిసిన కవి శ్రీధర్‌బాబు అని కొనియాడారు. తెలుగులో కవిత్వం రాసేవారు చాలా మంది ఉన్నారని, వారు బయటి ప్రపంచాన్ని పట్టించుకోరని అన్నారు. తెలంగాణ అస్తిత్వ ధోరణిలో వస్తున్న కవితలో శ్రీధర్‌బాబుది డిఫరెంట్ ధోరణి అని భిన్నమైన శైలిలో కవిత్వాన్ని అందిస్తున్నారని అన్నారు. ప్రముఖ చిత్రకారుడు ఏలే లక్ష్మణ్ మాట్లాడుతూ, అద్భుతమైన కవిత్వాన్ని సమాజానికి అందించారని అన్నారు. ప్రొఫెసర్ పిల్లలమర్రి రాములు మాట్లాడుతూ, న్యాయవాదిగా కొనసాగడం ఇష్టం లేక రచనలపై ఆసక్తితో జర్నలిజంలోకి శ్రీధర్‌బాబు అడుగుపెట్టారని అన్నారు. కార్యక్రమంలో రచయిత్రి విమల, రచయిత సిద్ధార్థ, కవి ప్రసాదమూర్తి, పసునూరు శ్రీధర్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

మహాధర్నాకు తరలిన బీజేపీ శ్రేణులు


పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి మహాధర్నాకు వెళ్తున్న రవికుమార్‌యాదవ్

గచ్చిబౌలి, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ ప్రభుత్వ తీరుకు నిరసనగా ఇందిరాపార్కు వద్ద బీజేపీ నిర్వహించిన మహాధర్నాకు శేరిలింగంపల్లి నియోజకవర్గం నుంచి బీజేపీ శ్రేణులు పెద్దఎత్తున తరలివెళ్లారు. ఆదివారం ఉదయం శేరిలింగంపల్లి ఇన్‌చార్జి రవికుమార్‌యాదవ్ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లారు. ఈ సందర్భంగా రవికుమార్‌యాదవ్ మాట్లాడుతూ.. ఆరు వాగ్దానాలు, 66 మోసాలతో గెలిచిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు చేసింది శూన్యమన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను గాలికొదిలేసిందని విమర్శించారు. హైడ్రా పేరుతో పేదలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తులం బంగారం, ఎకరాకు రూ.15వేలు అంటూ మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు గుణపాఠం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని ఆయన అన్నారు.


కార్యక్రమంలో పాల్గొన్న బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కుమార్‌యాదవ్

విద్యార్థులకు క్రీడల్లోనూ పోటీతత్వం ఉండాలి

హైదర్‌నగర్, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి): క్రీడలు మానసిక స్థైర్యాన్ని పెంచుతాయని బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కుమార్‌యాదవ్ అన్నారు. ఆదివారం వివేకానందనగర్ డివిజన్‌లోని ఉదయ్ మాస్టర్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి మార్షల్ ఆర్ట్స్, కరాటే పోటీలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా కుమార్‌యాదవ్ మాట్లాడుతూ.. మార్షల్ ఆర్ట్స్, కరాటే క్రీడలు మానసిక ధైర్యాన్ని నింపుతాయన్నారు. కరాటే ఆత్మరక్షణకు ఉపయోగపడుతుందన్నారు. విద్యార్థులు క్రీడల్లోనూ పోటీ తత్వాన్ని అలవర్చుకొని శారీరక, మానసిక ఉల్లాసాన్ని పెంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్లు, మార్షల్ ఆర్ట్స్ మాస్టర్లు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

పద్మశాలీలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలి


కార్యక్రమంలో మాట్లాడుతున్న కార్పొరేటర్ సింధూఆదర్శ్‌రెడ్డి

ఖైల్‌కాలనీ, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి): సంస్కృతి, సంప్రదాయాలను గౌరవిస్తూ వాటి విలువలను ముందుతరాలకు అందించాలని భారతీనగర్ కార్పొరేటర్ సింధూఆదర్శ్‌రెడ్డి పేర్కొన్నారు. బీహెచ్ఈఎల్ టౌన్‌షిప్‌లోని ఇంటర్నేషనల్ క్లబ్‌లో ఆదివారం పద్మశాలీల సమ్మేళనం జరిగింది. కార్యక్రమంలో శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్, రామచంద్రాపురం కార్పొరేటర్ పుష్పానగేష్ యాదవ్, తెల్లాపూర్ మాజీ సర్పంచ్ సోమిరెడ్డిలతో కలిసి ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని, అభివృద్ధి కార్యక్రమాల్లో ప్రజలు భాగస్వాములు కావాలని కోరారు. సమాజంలో శాంతిస్థాపనకు పద్మశాలీ కుల సంఘాలు కృషి చేయాలని, పద్మశాలీలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని సూచించారు. కార్యక్రమంలో సంఘం నాయకులు గుండు నారాయణ, సోందాస్, రవీందర్‌రావు, నాగభూషణం, రమేష్, వీణ నారాయణ, చిరంజీవులు, వాసుదేవ్ తదితరులు పాల్గొన్నారు.

బ్రెయిన్‌డెడ్ వ్యక్తి అవయవాలు దానం


చింత మధుసూదన్(ఫైల్)

మన్సూరాబాద్, డిసెంబరు 7(ఆంధ్రజ్యోతి): బ్రెయిన్‌డెడ్ అయిన వ్యక్తి అవయవాలు దానం చేసి ఆదర్శంగా నిలిచింది ఓ కుటుంబం. వివరాల్లోకి వెళితే.. సూర్యాపేట జిల్లా పిన్నాయిపల్లి గ్రామానికి చెందిన చింత చిన్ననర్సయ్య, సైదమ్మ దంపతుల రెండో కుమారుడు చింత మధుసూదన్(35)కు భార్య జ్యోతి, కుమార్తె, ఇద్దరు కుమారులు ఉన్నారు. బతుకుదెరువు కోసం భార్యాపిల్లలతో నగరంలోని లక్డీకపూల్‌లో నివాసముంటూ వాచ్‌మన్‌గా పనిచేస్తున్నాడు. మధుసూదన్ కుమారులిద్దరూ యాదాద్రి- భువనగిరి జిల్లా పోచంపల్లి మండలం దేశ్‌ముఖ్ గ్రామంలోని మహాత్మాజ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలో విద్యనభ్యసిస్తున్నారు. చిన్నకుమారుడికి జ్వరం వచ్చిందని పాఠశాల ప్రిన్సిపాల్ గురువారం మధుసూదన్‌కు ఫోన్ చేయగా వెంటనే కుమారుడిని చూసేందుకు బయల్దేరాడు. ఈ క్రమంలో అబ్దుల్లాపూర్‌మెట్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడగా అదేరోజు కామినేని ఆస్పత్రికి చికిత్స నిమిత్తం తీసుకువచ్చారు. తలకు తీవ్రంగా గాయాలై బ్రెయిన్‌డెడ్ కావడంతో మధుసూదన్ ఆదివారం ఉదయం మృతిచెందారు. వైద్యబృందం అవయవదానంపై కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించగా వారు సుముఖత తెలపడంతో మధుసూదన్ కాలేయం, కిడ్నీలు, కంటి కార్నియాలు దానం చేశారు.

జీవో నంబర్ 137ను రద్దు చేయాలి

- తెలంగాణ లెదర్ ఆర్టిజన్స్ కోఆపరేటివ్ సొసైటీ అధ్యక్షుడు పల్లెల వీరస్వామి


అంబేడ్కర్ విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేస్తున్న తెలంగాణ లెదర్ ఆర్టిజన్స్ కోఆపరేటివ్ సొసైటీ నేతలు

కవాడిగూడ, డిసెంబరు 7(ఆంధ్రజ్యోతి): జీవో నంబర్ 137ను వెంటనే రద్దు చేయాలని తెలంగాణ లెదర్ ఆర్టిజన్స్ కోఆపరేటివ్ సొసైటీ అధ్యక్షుడు పల్లెల వీరస్వామి, కార్యదర్శి ములుగు రాజు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రభుత్వం తెలంగాణ లెదర్ ఇండస్ట్రీ ప్రమోషన్ ఆఫ్ కార్పొరేషన్‌లో గల 43ఎకరాల భూముల్లో 3.21 ఎకరాలను పెట్రోల్ బంకులకు 33 సంవత్సరాల పాటు లీజుకు ఇస్తున్నామని జీవో నెంబరు 137ను ప్రభుత్వం తీసుకువచ్చిందని ఈ జీవో వల్ల మాదిగ సామాజిక వర్గానికి తీరని అన్యాయం జరుగుతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం లోయర్ ట్యాంక్‌బండ్‌లోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహం వద్ద జీవో నంబర్ 137ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ నిరసన ప్రదర్శన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 5.16 ఎకరాలలో యూనిట్ మాల్, యాభై అంతస్తులలో వాణిజ్య సముదాయాలకు మాల్ నిర్మించబోతున్నామని ప్రభుత్వం ప్రకటించిందని ఈ మాల్‌లో లెదర్ ఉత్పత్తుల కోసం వాణిజ్య సముదాయాన్ని కేటాయిస్తామని ఎక్కడా పేర్కొనలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి కార్పొరేట్ వాణిజ్య సముదాయాల ఏర్పాటును వెంటనే నిలిపివేయాలి లేదా మాకు అందులో యాభై శాతం వాటా కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రస్తుత లిడ్‌క్యాప్‌ను తెలంగాణ లెదర్ ఇండస్ట్రీస్ ప్రమోషన్ ఆఫ్ కార్పొరేషన్‌గా పునరుద్ధరించాలని చైర్మన్, డైరెక్టర్లను నియమించాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో ఉపాధ్యక్షులు రవీందర్, మొగిలి, కొండయ్య, రాంబాబు, ఓంప్రకాష్, రమేష్, జాన్ సతీష్, రాజు, శ్యాం పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న మాజీమంత్రి జగదీష్‌రెడ్డి

ప్రపంచంలోనే అతిపెద్ద స్కామ్ హిల్ట్ పాలసీ

- బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీష్‌రెడ్డి

రాంనగర్, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి): భారతదేశ చరిత్రలోనే కాదు ప్రపంచంలోనే అతిపెద్ద స్కామ్ హిల్ట్ పాలసీ పేరుతో జరుగుతుందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే గుంతకండ్ల జగదీష్‌రెడ్డి ఆరోపించారు. ఆదివారం సుందరయ్య విజ్ఞానకేంద్రంలో తెలంగాణ సోషల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో హిల్ట్ - పి ఎవరికోసం? ఇందు కోసం? పేరుతో రౌండ్ టేబుల్ సమావేశం ఓ.నరసింహారెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ భూములను ఇష్టం వచ్చినట్లు తమకు నచ్చినవారికి కట్టబెడుతున్నారని విమర్శించారు. రూ.5లక్షల కోట్ల ప్రజల ఆస్తిని 440మంది పంచుకోవాలని చూస్తున్నారని ఆరోపించారు. ఇందులో భాగస్వాములైన వారిని ఎవ్వరినీ వదలమన్నారు. న్యాయపోరాటం చేస్తామని, భూములను కాపాడతామన్నారు. భూదోపిడీకి పాల్పడే వారిని తాము వచ్చాక జైలుకు పంపుతామని, ప్రజా అవసరాల కోసమే ఇండస్ట్రియల్ భూములు వినియోగించాలని సూచించారు. హైదరాబాద్ ప్రజలనే కాదు, తెలంగాణ ప్రజలను మోసం చేయడానికే ఈ హిల్ట్ పి పాలసీ అని ఆయన ఆరోపించారు. పారిశ్రామిక భూములను ఒక పథకం ప్రకారం తక్కువ ధరకు కట్టబెట్టే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. ప్రభుత్వం తీసుకొచ్చిన హిల్ట్ పాలసీలో పెద్ద కుట్ర కోణం ఉందని ఆరోపించారు. 40 ఏళ్ల క్రితం ప్రభుత్వం నాచారం ఇండస్ట్రియల్ ఏరియాను 700 ఎకరాలతో నిర్మించిందన్నారు. అయితే పొల్యూషన్ చేసే కంపెనీలను తరలించాలనే సాకుతో ప్రభుత్వం పొల్యూషన్ చేయని కంపెనీలను కూడా తరలించాలని చూస్తుందని ఆరోపించారు. దోపిడీ దొంగల్లా భూముల కోసం హిల్ట్ పాలసీ అమలు చేయాలని చూస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ, సీపీఐ(ఎం) న్యూడెమోక్రసీ నేత కె.గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

రెండేళ్ల కాంగ్రెస్ పాలన అవినీతిమయం

- అప్పులు తప్ప అభివృద్ధి ఎక్కడ?
- రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు


సమావేశంలో మాట్లాడుతున్న మాట్లాడుతున్న తెలంగాణ నాలెడ్జ్ సెంటర్, రీసెర్చ్ సెంటర్ డైరెక్టర్ గోసుల శ్రీనివాస్ యాదవ్

పంజాగుట్ట, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిందని పలువురు వక్తలు ఆరోపించారు. ఎన్నికల ముందు ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చలేదని, అవినీతి, అప్పులు తప్ప అభివృద్ధి అనేదేమీ లేదని వారు మండిపడ్డారు. తెలంగాణ నాలెడ్జ్ సెంటర్, రీసెర్చ్ సెంటర్ ఆధ్వర్యంలో ఆదివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో 'కాంగ్రెస్ ప్రభుత్వం రెండేళ్ల పాలన- విజయాలు- వైఫల్యాలు' అనే అంశంపై రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. సెంటర్ డైరెక్టర్ గోసుల శ్రీనివాస్ యాదవ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ మాజీ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్, పలు కార్పొరేషన్ల మాజీ చైర్మన్‌లు వెంకటేశ్వర్ రెడ్డి, వాసుదేవ రెడ్డి, పల్లె రవికుమార్, ఎంవీ ఫౌండేషన్ జాతీయ కన్వీనర్ వెంకట్ రెడ్డి, టీపీఎస్సీ మాజీ సభ్యురాలు సుమిత్రా, బీఆర్ఎస్ లీగల్ సెల్ నాయకుడు జక్కుల లక్ష్మణ్, ఆర్థికవేత్త పాపారావు, మాజీ కార్పొరేటర్ మహేష్ యాదవ్, ఎల్.హెచ్.పీ.ఎస్ అధ్యక్షుడు రాంబల్ నాయక్, తదితరులు మాట్లాడారు. ప్రభుత్వం విద్యా రంగం మీద రూ.18 వేల కోట్లు ఖర్చు పెడుతుండగా, తల్లిదండ్రులు తమ పిల్లల చదువు కోసం రూ.20 వేల కోట్లకు పైగా ఖర్చు పెడుతున్నారన్నారు. పిల్లల సమస్యలు ఆలోచించకుండా 2047 పై ఎలా ఆలోచిస్తారని విమర్శించారు. విద్యపై కమిషన్ వేశారు, కానీ ఆ నివేదికపై ఏమి చర్చించారని ప్రశ్నించారు. రైతుల ఆత్మహత్యలు పెరిగాయని, ఫీజులు అరికట్టాలని, విద్యా హక్కు చట్టం పకడ్బందీగా అమలు చేసి ప్రైవేట్ రంగాన్ని నియంత్రించాలని ఆయన డిమాండ్ చేశారు. విద్య అనేది ప్రభుత్వ ఆధీనంలో ఉండాలన్నారు. ఈ సమావేశంలో చేసిన సూచనలను ఒక నివేదిక రూపంలో సీఎంకు పంపుతామని నిర్వాహకులు వివరించారు.


అయ్యప్ప పడిపూజలో ఎమ్మెల్యేలు మల్లారెడ్డి, వివేకానంద్

ఘనంగా అయ్యప్ప పడిపూజ

పేట్‌బషీరాబాద్, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి): మనలోని దుర్మార్గాలను వదిలి సన్మార్గం వైపుగా నడిపేదే అయ్యప్ప దీక్ష అని మాజీ మంత్రి మల్లారెడ్డి అన్నారు. జీడిమెట్ల డివిజన్ సుచిత్రా చౌరస్తాలో గల మైదానంలో తత్వమసి సేవా సమాజం ఆధ్వర్యంలో ఆదివారం పడిపూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ తో కలిసి మాజీ మంత్రి మల్లారెడ్డి హాజరై స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంతో అయ్యప్ప నామస్మరణతో మార్మోగింది. స్వాములు పాడిన అయ్యప్ప పాటలు అందరిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో తత్వమసి సేవా సంఘం సభ్యులు చంద్రం, స్వామి, మురళీకృష్ణ, జైహింద్, నాగరాజు, కృష్ణారెడ్డి, శివకుమార్, సిద్ధిరాములు, కృపాకర్, బీఆర్‌ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నేడు జంట సర్కిళ్లలో ప్రజావాణి

కుత్బుల్లాపూర్, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్, గాజులరామారం జంట సర్కిళ్లలో సోమవారం ప్రజావాణిని నిర్వహించనున్నట్లు ఉపకమిషనర్లు నర్సింహ, మల్లారెడ్డిలు ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. సోమవారం ఉదయం పదిన్నర గంటల నుంచి మధ్యాహ్నం వరకు నిర్వహించే ఈ కార్యక్రమంలో ప్రజలు నేరుగా వచ్చి ఫిర్యాదు చేయొచ్చన్నారు. సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణిని సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు.

ప్రభుత్వాల నిర్లక్ష్యంతోనే ఈశ్వరాచారి ఆత్మహత్య


రవీందర్

కుత్బుల్లాపూర్, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి): కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యం వల్లే సాయి ఈశ్వరాచారి ఆత్మహత్య చేసుకున్నారని విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ ఐక్య సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నందిపేట రవీందర్ ఆరోపించారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించి గవర్నర్‌కు పంపించామని కాలయాపన చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్రంపై నిందలు వేయడంపై పెట్టే దృష్టి రిజర్వేషన్లు సాధించేందుకు పెడిగే బాగుంటుందని ఆయన అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి బీసీలకు 42శాతం రిజర్వేషన్లు అమలు చేయాలన్ని, లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని రవీందర్ హెచ్చరించారు.


సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న కాంగ్రెస్ నేత హన్మంత్‌రెడ్డి

కాంగ్రెస్ ప్రభుత్వంలోనే కాలనీల అభివృద్ధి

పేట్‌బషీరాబాద్, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ ప్రభుత్వంలో కాలనీలు అభివృద్ధి చెందుతున్నాయని పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి కొలన్ హన్మంత్‌రెడ్డి అన్నారు. జీడిమెట్ల డివిజన్‌లోని ఉడ్ కాలనీలో సీసీ రోడ్డు పనులకు ఆదివారం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్ల పరిస్థితిపై మేడ్చల్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి శ్రీధర్‌బాబుకు వివరించానని చెప్పారు. స్పెషల్ ఫండ్స్ కింద రూ.94లక్షలు మంజూరు చేశారని గుర్తు చేశారు. ఈ సందర్భంగా హన్మంత్‌రెడ్డిని కాలనీవాసులు శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు శ్రావణ్‌కుమార్, శ్రీనివాస్, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

దుండిగల్, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి): బీకేఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం దుండిగల్ మున్సిపాలిటీ బహదూర్‌పల్లి జేఎన్ఎన్‌యూఆర్ఎం ఇందిరమ్మ కాలనీలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. వైద్య శిబిరానికి కాంగ్రెస్ పార్టీ నాయకుడు బొంగునూరి కిషోర్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై వైద్య పరీక్షలు చేయించుకున్న వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని కిషోర్‌రెడ్డి సూచించారు. కార్యక్రమంలో సాదూయాదవ్, మాజీ సర్పంచ్ కావలి గణేశ్, పర్శరాంగౌడ్, ధర్మారెడ్డి, రాంబాబు గౌడ్, గోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


శ్రీనివాసచారి, వెంకట్రామయ్యలను సన్మానిస్తున్న సంఘం సభ్యులు

స్వర్ణకార సంఘం అధ్యక్షుడిగా శ్రీనివాసచారి

కుత్బుల్లాపూర్, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి): స్వర్ణకార సంఘం కుత్బుల్లాపూర్ మండల అధ్యక్షుడిగా చొల్లేటి శ్రీనివాసచారి ఎన్నికయ్యారు. ఆదివారం పద్మానగర్ ఫేజ్-2లోని సంఘం కార్యాలయంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. సంఘం ఉపాధ్యక్షుడిగా పొత్తునూరు వెంకట్రామయ్య, ఇతర సభ్యులు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వారిని సంఘం సభ్యులు సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ, సంఘం అభివృద్ధికి తమ వంతుగా కృషి చేస్తామని తెలిపారు. తమ ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

బ్రెయిన్‌డెడ్ వ్యక్తి అవయవాలు దానం


మధుసూదన్(ఫైల్)

మన్సూరాబాద్, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి): బ్రెయిన్‌డెడ్ అయిన వ్యక్తి అవయవాలు దానం చేసి ఆదర్శంగా నిలిచింది ఓ కుటుంబం. వివరాల్లోకి వెళితే.. సూర్యాపేట జిల్లా పిన్నాయిపల్లి గ్రామానికి చెందిన చింత చిన్ననర్సయ్య, సైదమ్మ దంపతుల రెండో కుమారుడు చింత మధుసూదన్(35)కు భార్య జ్యోతి, కుమార్తె, ఇద్దరు కుమారులు ఉన్నారు. బతుకుదెరువు కోసం భార్యాపిల్లలతో నగరంలోని లక్డీకపూల్‌లో నివాసముంటూ వాచ్‌మన్‌గా పనిచేస్తున్నాడు. మధుసూదన్ కుమారులిద్దరూ యాదాద్రి- భువనగిరి జిల్లా పోచంపల్లి మండలం దేశ్‌ముఖ్ గ్రామంలోని మహాత్మాజ్యోతిభాపూలే గురుకుల పాఠశాలలో విద్యనభ్యసిస్తున్నారు. చిన్నకుమారుడికి జ్వరం వచ్చిందని పాఠశాల ప్రిన్సిపాల్ గురువారం మధుసూదన్‌కు ఫోన్ చేయగా వెంటనే కుమారుడిని చూసేందుకు బయల్దేరాడు. ఈ క్రమంలో అబ్దుల్లాపూర్‌మెట్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడగా అదేరోజు కామినేని ఆస్పత్రికి చికిత్స నిమిత్తం తీసుకువచ్చారు. తలకు తీవ్రంగా గాయాలై బ్రెయిన్‌డెడ్ కావడంతో మధుసూదన్ ఆదివారం ఉదయం మృతిచెందారు. వైద్యబృందం అవయవదానంపై కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించగా వారు సుముఖత తెలపడంతో మధుసూదన్ కాలేయం, కిడ్నీలు, కంటి కార్నియాలు దానం చేశారు.

రోడ్లు బాగుపడేదెప్పుడో..?

- డీపోచంపల్లిలో అధ్వానంగా రహదారులు
- ఇబ్బందుల్లో వాహనదారులు
- పట్టించుకోని అధికారులు, ప్రజాప్రతినిధులు



డీపోచంపల్లిలోని రహదారులపై గుంతలు

దుండిగల్, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి): ఆ గ్రామంలో అందరూ అధికార పార్టీ నాయకులే. ఆ నాయకులందరికి అధికారులతో పాటు ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు, మంత్రులు, ముఖ్యమంత్రి వరకు పరిచయాలు ఉన్నాయి. నిత్యం వారు ఏ పనిమీద బయటకు వెళ్లాలన్నా.. 2-4 కార్లలో తమ అనుచరగణంతో బయలుదేరి హంగామా సృష్టిస్తారు. నిత్యం ఆ రహదారులపైనే ప్రయాణిస్తున్నా.. ఆ రోడ్లపై ఉన్న గుంతలు వారికి కనిపించకపోవడం గమనార్హం. దుండిగల్ సర్కిల్‌లోని డీపోచంపల్లిలో దాదాపు అన్ని రహదారులు గుంతలమయంగా మారాయి. ఈ రహదారులపై వాహనదారులు వెళ్లాలంటే నరకం చూస్తున్నామని, రోడ్లు బాగుపడేదెప్పుడోనని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోవడం లేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

అడుగుకో గుంత..

దుండిగల్ సర్కిల్‌లోని డీపోచంపల్లి గ్రామంలో అడుగడుగునా గుంతలు ఏర్పడ్డాయి. ఆ గ్రామం నుంచి దుండిగల్, నాగుళూరు, సారెగూడెం ఔటర్ రింగ్ రోడ్డు, గాగిల్లాపూర్ వరకు వెళ్లాంటే ఆ గుంతల రహదారిపైనే వెళ్లాలి. అంతేగాక దుండిగల్ ఓఆర్ఆర్ పక్కన నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్ నివాసితులు కూడా ఆ రోడ్డు మీదనే రాకపోకలు సాగిస్తూ.. గండిమైసమ్మ చౌరస్తాకు చేరుకోవల్సిందే. స్థానికులే కాదు చివరకు మున్సిపల్ అధికారులు కూడా ఆ గుంతల రోడ్డు మీదుగానే వెళ్లాలి. ఇబ్బందులు పడుతూ వెళుతున్న ఆ అధికారులు, ప్రజాప్రతినిధులకు ఈ గుంతలను పూడ్చాలని ఆలోచన రావడం లేదా అని స్థానికులు చర్చించుకుంటున్నారు. కనీసం ఇప్పటికైనా సంబంధిత అధికారులు, అధికార పార్టీ కాంగ్రెస్ నాయకులు స్పందించి గుంతల రోడ్లను పూడ్చడం లేదా పూర్తి స్థాయిలో రోడ్డుకు మరమ్మతులు చేయాలని స్థానికులు కోరుతున్నారు.


డీ పోచంపల్లి సబ్‌స్టేషన్‌కు కొద్ది దూరంలో రోడ్డుపై ఏర్పడిన గుంతలు

రోడ్డుపై వెళ్లాలంటే భయమేస్తోంది

గండిమైసమ్మ చౌరస్తా నుంచి డీపోచంపల్లి మీదుగా దుండిగల్ వైపు పోవాలంటే అక్కడ విస్టా హోమ్స్ వెనకాల గేటు మొదలుకుని సబ్‌స్టేషన్ ముందు, చింతచెరువు వద్ద, గ్రామానికి కొద్ది దూరంలో ఉన్న రోడ్లపై గుంతలు ఏర్పడ్డాయి. ఈ రోడ్లపై ఏర్పడిన గుంతల వల్ల బైకుపై వెళ్లాలంటే ఎక్కడ పడిపోతామోనని భయమేస్తోంది. గ్రామంలో అందరూ అధికార పార్టీ నాయకులే. నాయకులు స్పందించి గుంతల రోడ్డుకు మరమ్మతులు చేయించాలి.

- ప్రవీణ్, దుండిగల్

విద్యార్థుల కోసమైనా మరమ్మతులు చేయించాలి

డీపోచంపల్లి రోడ్డు మీదుగా దుండిగల్‌లోని ఇంజనీరింగ్ కళాశాలకు వెళ్లి రావడానికి అనేక ఇబ్బందులు పడుతున్నాం. ఆటోలో ప్రయాణించాలంటే డ్రైవర్లు కూడా భయపడుతున్నారు. నిత్యం అధికారులు ఈ రోడ్డు మీది నుంచే ప్రయాణిస్తారు. అయినా రోడ్డుకు మరమ్మతులు చేయించడంలో విఫలమవుతున్నారు. కనీసం కళాశాలకు వెళ్లే విద్యార్థుల పరిస్థితిని అర్థం చేసుకుని మరమ్మతులు చేయించాలి.

- సాయిచరణ్, ఎంఎల్ఆర్ఐటీ ఇంజనీరింగ్ విద్యార్థి

అతిపెద్ద స్కామ్ హిల్ట్ పాలసీ: జగదీష్‌రెడ్డి


సమావేశంలో మాట్లాడుతున్న మాజీమంత్రి జగదీష్‌రెడ్డి

రాంనగర్, డిసెంబరు 7(ఆంధ్రజ్యోతి): భారతదేశ చరిత్రలోనే కాదు ప్రపంచంలోనే అతిపెద్ద స్కామ్ హిల్ట్ పాలసీ పేరుతో జరుగుతుందని మాజీమంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్‌రెడ్డి ఆరోపించారు. ఆదివారం సుందరయ్య విజ్ఞానకేంద్రంలో తెలంగాణ సోషల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో హిల్ట్ - పి ఎవరి కోసం? ఎందు కోసం? పేరుతో రౌండ్ టేబుల్ సమావేశం నరసింహారెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వ భూములను ఇష్టం వచ్చినట్లు తమకు నచ్చినవారికి కట్టబెడుతున్నారని విమర్శించారు. 5లక్షల కోట్ల ప్రజల ఆస్తిని 440మంది పంచుకోవాలని చేస్తున్నారని ఆరోపించారు. ఇందులో భాగస్వాములైన వారిని ఎవ్వరినీ వదలమన్నారు. న్యాయపోరాటం చేస్తామని, భూములను కాపాడతామని వారు అన్నారు. భూదోపిడీకి పాల్పడే వారిని తాము వచ్చాక జైలుకు పంపుతామని, ప్రజా అవసరాల కోసమే ఇండస్ట్రియల్ భూములను వినియోగించాలని సూచించారు. హైదరాబాద్ ప్రజలనే కాదు, తెలంగాణ ప్రజలను మోసం చేయడానికే ఈ హిల్ట్ పాలసీ అని ఆయన ఆరోపించారు. పారిశ్రామిక భూములను ఒక పథకం ప్రకారం తక్కువ ధరకు కట్టబెట్టే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. ప్రభుత్వం తీసుకొచ్చిన హిల్ట్ పాలసీలో పెద్ద కుట్ర కోణం ఉందని ఆరోపించారు. 40 ఏళ్ల క్రితం ప్రభుత్వం నాచారం ఇండస్ట్రియల్ ఏరియాను 700 ఎకరాలతో నిర్మించిందన్నారు. అయితే పొల్యూషన్ చేసే కంపెనీలను తరలించాలనే సాకుతో ప్రభుత్వం పొల్యూషన్ చేయని కంపెనీలను కూడా తరలించాలని చూస్తుందని ఆయన ఆరోపించారు. దోపిడీ దొంగల్లా భూముల కోసం హిల్ట్ పాలసీ అమలు చేయాలని చూస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ, సీపీఐ(ఎం) న్యూడెమోక్రసీ నేత కె.గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

జీవో నంబర్ 137ను రద్దు చేయాలి

- తెలంగాణ లెదర్ ఆర్టిజన్స్ కో ఆపరేటివ్ సొసైటీ అధ్యక్షుడు పల్లెల వీరస్వామి



అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేస్తున్న తెలంగాణ లెదర్ ఆర్టిజన్స్ కోఆపరేటివ్ సొసైటీ నేతలు

కవాడిగూడ, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి): జీవో నంబర్ 137ను వెంటనే రద్దు చేయాలని తెలంగాణ లెదర్ ఆర్టిజన్స్ కో ఆపరేటివ్ సొసైటీ అధ్యక్షుడు పల్లెల వీరస్వామి, కార్యదర్శి ములుగు రాజు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ లెదర్ ఇండస్ట్రీ ప్రమోషన్ ఆఫ్ కార్పొరేషన్‌లో గల 43ఎకరాల భూముల్లో 3.21 ఎకరాలను పెట్రోల్ బంకులకు 33 సంవత్సరాల పాటు లీజుకు ఇస్తున్నామని జీవో నెంబరు 137ను ప్రభుత్వం తీసుకువచ్చిందన్నారు. ఆ జీవో వల్ల మాదిగ సామాజిక వర్గానికి తీరని అన్యాయం జరుగుతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం లోయర్ ట్యాంక్‌బండ్‌లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద జీవో నంబర్ 137ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ నిరసన ప్రదర్శన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, 5.16 ఎకరాలలో యూనిట్ మాల్, 50అంతస్తులలో వాణిజ్య సముదాయాలకు మాల్ నిర్మించబోతున్నామని ప్రభుత్వం ప్రకటించిందని అన్నారు. ఈ మాల్‌లో లెదర్ ఉత్పత్తుల కోసం వాణిజ్య సముదాయాన్ని కేటాయిస్తామని ఎక్కడా పేర్కొనలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి కార్పొరేట్ వాణిజ్య సముదాయాల ఏర్పాటును వెంటనే నిలిపివేయాలని లేదా తమకు అందులో యాభై శాతం వాటా కల్పించాలని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రస్తుత లిడ్‌క్యాప్‌ను తెలంగాణ లెదర్ ఇండస్ట్రీస్ ప్రమోషన్ ఆఫ్ కార్పొరేషన్‌గా పునరుద్ధరించాలని, చైర్మన్, డైరెక్టర్లను నియమించాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు రవీందర్, మోగిలి, కొండయ్య, రాంబాబు, ఓంప్రకాష్, రమేష్, జాన్ సతీష్, రాజు, శ్యాం తదితరులు పాల్గొన్నారు.

అవినీతి, అప్పులే.. చేసిందేమీ లేదు

- కాంగ్రెస్ రెండేళ్ల పాలనపై రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు


మాట్లాడుతున్న తెలంగాణ నాలెడ్జ్ సెంటర్, రీసెర్చ్ సెంటర్ డైరెక్టర్ గోసుల శ్రీనివాస్‌యాదవ్

పంజాగుట్ట, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిందని పలువురు వక్తలు ఆరోపించారు. ఎన్నికల ముందు ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చలేదని, అవినీతి, అప్పులు తప్ప అభివృద్ధి చేసిందేమని లేదని వారు మండిపడ్డారు. తెలంగాణ నాలెడ్జ్ సెంటర్, రీసెర్చ్ సెంటర్ ఆధ్వర్యంలో 'కాంగ్రెస్ ప్రభుత్వం రెండేళ్ల పాలన- విజయాలు- వైఫల్యాలు' అనే అంశంపై ఆదివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. సెంటర్ డైరెక్టర్ గోసుల శ్రీనివాస్‌యాదవ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ మాజీ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్, పలు కార్పొరేషన్ల మాజీ చైర్మన్‌లు వెంకటేశ్వర్ రెడ్డి, వాసుదేవ రెడ్డి, పల్లె రవికుమార్, ఎంవీ ఫౌండేషన్ జాతీయ కన్వీనర్ వెంకట్ రెడ్డి, టీఎస్‌పీఎస్సీ మాజీ సభ్యురాలు సుమిత్రా, బీఆర్‌ఎస్ లీగల్ సెల్ నాయకుడు జక్కుల లక్ష్మణ్, ఆర్థికవేత్త పాపారావు, మాజీ కార్పొరేటర్ మహేష్ యాదవ్, ఎల్.హెచ్.పీ.ఎస్ అధ్యక్షుడు రాంబల్‌నాయక్ తదితరులు మాట్లాడారు. ప్రభుత్వం విద్యా రంగం మీద రూ.18 వేల కోట్లు ఖర్చు పెడుతుండగా, తల్లిదండ్రులు తమ పిల్లల చదువు కోసం రూ.20 వేల కోట్లకు పైగా ఖర్చు పెడుతున్నారన్నారు. పిల్లల సమస్యలు ఆలోచించకుండా 2047పై ఎలా ఆలోచిస్తారని విమర్శించారు. విద్యపై కమిషన్ వేశారు, కానీ ఆ నివేదికపై ఏమి చర్చించారని ప్రశ్నించారు. రైతుల ఆత్మహత్యలు పెరిగాయని, ఫీజులు అరికట్టాలని, విద్యా హక్కు చట్టం పకడ్బందీగా అమలు చేసి, ప్రైవేట్ రంగాన్ని నియంత్రించాలని డిమాండ్ చేశారు. విద్య అనేది ప్రభుత్వ ఆధీనంలో ఉండాలన్నారు. ఈ సమావేశంలో చేసిన సూచనలను ఒక నివేదిక రూపంలో సీఎంకు పంపుతామని నిర్వాహకులు వివరించారు.

సాహిత్య కళారూపకంగా కవిత్వం

- ప్రముఖ సినీ దర్శకుడు బి.నర్సింగ్‌రావు


ఏకాంతం ఒక అతిథి కవిత పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న ఏలే లక్ష్మణ్, నర్సింగ్‌రావు తదితరులు

బర్కత్‌పుర, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి): ఆనాడు నాటకం కళారూపకంగా నిలబడగా నేడు కవిత్వం సాహిత్య కళారూపకంగా నిలబడుతుందని ప్రముఖ సినీ దర్శకుడు బి.నర్సింగ్‌రావు అన్నారు. సాహిత్యంలో కవిత్వం భాగమైనప్పుడు నిగూఢత లేకపోతే అది నిలబడలేదన్నారు. ఆదివారం రాత్రి బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో పసునూరు శ్రీధర్‌బాబు రచించిన ఏకాంతం ఒక అతిథి కవిత పుస్తకాన్ని ప్రముఖ చిత్రకారుడు ఏలే లక్ష్మణ్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బి.నర్సింగ్‌రావు మాట్లాడుతూ, కవిత్వం ఒక వ్యసనం వంటిదని, అందులో దిగిన వారు బయటకు రావడం కష్టమన్నారు. కళాత్మకమైన విలువలు తెలిసిన కవి శ్రీధర్‌బాబు అని కొనియాడారు. తెలుగులో కవిత్వం రాసే వారు చాలా మంది ఉన్నారని, వారు బయటి ప్రపంచాన్ని పట్టించుకోరని అన్నారు. తెలంగాణ అస్తిత్వ దోరణిలో వస్తున్న కవితలో శ్రీధర్‌బాబుది డిఫరెంట్ దోరణి అని భిన్నమైన శైలిలో కవిత్వాన్ని అందిస్తున్నారని అన్నారు. ప్రముఖ చిత్రకారుడు ఏలే లక్ష్మణ్ మాట్లాడుతూ, అద్భుతమైన కవిత్వాన్ని సమాజానికి అందించారని అన్నారు. ప్రొఫెసర్ పిల్లలమర్రి రాములు మాట్లాడుతూ, న్యాయవాదిగా కొనసాగడం ఇష్టం లేక రచనలపై ఆసక్తితో జర్నలిజంలోకి శ్రీధర్‌బాబు అడుగుపెట్టారని అన్నారు. కార్యక్రమంలో రచయిత్రి విమల, రచయిత సిద్ధార్థ, కవి ప్రసాదమూర్తి, పసునూరు శ్రీధర్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

నేడు భగత్‌సింగ్‌నగర్‌లో ఉచిత వైద్యశిబిరం

కుత్బుల్లాపూర్, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి): గాజులరామారం సర్కిల్ చింతల్ డివిజన్ భగత్‌సింగ్‌నగర్‌లోని సమావేశ మందిరంలో సోమవారం ఉచిత వైద్యశిబిరాన్ని నిర్వహించనున్నట్లు సంక్షేమ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు నరేందర్‌గౌడ్, ప్రతాప్‌రెడ్డిలు తెలిపారు. ఆదివారం వారు మాట్లాడుతూ, కారుణ్య సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి సహకారంతో సోమవారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు వైద్య శిబిరం కొనసాగుతుందని తెలిపారు. వైద్య శిబిరంలో రక్తం, బీపీ, షుగర్, ఈసీజీ ఇతర పరీక్షలను ఉచితంగా నిర్వహిస్తారని, ఈ అవకాశాన్ని స్థానికులు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

లక్ష్మణ్‌రెడ్డికి సన్మానం



వెటరన్ స్విమ్మర్, ఎంఎల్ఆర్ఐటీ విద్యాసంస్థల చైర్మన్ మర్రి లక్ష్మణ్‌రెడ్డిని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు సన్మానించారు. ఇటీవల 80 ఏళ్ల వయసులో కృష్ణా నదిని విజయవంతంగా ఈదిన లక్ష్మణ్ రెడ్డిని యువత ఆదర్శంగా తీసుకోవాలని ఎంఎల్ఆర్ఐటీలో ఆదివారం జరిగిన జేపీఎల్‌లో ప్రారంభోత్సవంలో హరీష్‌రావు అన్నారు.

అయ్యప్ప పూజలో గుడ్డు విసిరిన వ్యక్తుల అరెస్ట్


నిందితులను చూపుతున్న పోలీసులు

గాజులరామారం/ దుండిగల్, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి): అయ్యప్ప పడిపూజలో ఇద్దరు వ్యక్తులు మద్యం మత్తులో కోడిగుడ్డు విసిరిన వారిని సూరారం పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. సీఐ సుధీర్‌కృష్ణ తెలిపిన వివరాల ప్రకారం.. గాజులరామారం మెట్కాన్ గూడా గ్రీన్‌ఫీల్ హోమ్స్‌కు చెందిన పవన్‌రెడ్డి ఈ నెల 6న తన ఇంటి వద్ద సాయంత్రం అయ్యప్ప స్వాములతో కలిసి పూజ చేస్తున్నారు. మద్యం మత్తులో తోట ఆదిత్య, దుండిగల్ రామకృష్ణలు శనివారం రాత్రి పడిపూజ జరుగుతున్న ప్రదేశంలో కోడిగుడ్డును వేసి వెళ్లిపోయారు. దీంతో వెంటనే పవన్‌రెడ్డి స్వాముల మనోభావాలు దెబ్బతిన్నాయని పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు ఆదివారం ఉదయం ఆదిత్య, రామకృష్ణలను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. ఈ సంఘటనపై అయ్యప్ప స్వాములు ఆదివారం సూరారం చౌరస్తాలో నిరసన వ్యక్తం చేశారు. పోలీసులు అయ్యప్ప స్వాముల వద్దకు వచ్చి వారిని అరెస్ట్ చేశామని చెప్పడంతో శాంతించారు.

రేషన్ కోసం పడిగాపులు



సంజీవయ్యనగర్‌లోని ఎఫ్‌పీఎస్ నంబర్ 218 షాపును ఉదయం 10 గంటలైనా తెరువలేదు. దీంతో రేషన్ లబ్ధిదారులు షాపు తెరవకపోవడంతో గంటల తరబడి దుకాణం ముందు ఎదురుచూశారు. రేషన్ డీలర్లు సమయపాలన పాటించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

- కుత్బుల్లాపూర్, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి)

ప్రమాదకరంగా మ్యాన్‌హోల్



జీడిమెట్ల డివిజన్‌లోని సాగర్ టైలర్ సమీపంలోని చౌరస్తాలో భారీ వాహనాల రాకపోకలతో మ్యాన్‌హోల్ గ్రిల్ కుంగిపోయి ప్రమాదకరంగా మారింది. ఈ చౌరస్తాలో గ్రిల్స్‌ను గమనించని ద్విచక్ర వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారని పలువురు స్థానికులు ఆరోపిస్తున్నారు. ప్రమాదకరంగా మారిన గ్రిల్స్‌ను బాగుచేయాలని అధికారులను స్థానికులు కోరుతున్నారు.

- పేట్‌బషీరాబాద్, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి)

గంజాయి విక్రయిస్తున్న ఇద్దరు మహిళల అరెస్ట్

- 2.40 కిలోల సరుకు స్వాధీనం


నిందితురాళ్లతో పాటు స్వాధీనం చేసుకున్న గంజాయి చూపుతున్న ఎక్సైజ్ సిబ్బంది

హైదరాబాద్ సిటీ, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి): గంజాయి విక్రయిస్తున్న ఇద్దరు మహిళలను అరెస్ట్ చేసిన ఎక్సైజ్ పోలీసులు వారి నుంచి 2.4కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. నాంపల్లి రైల్వే స్టేషన్ సమీపంలోని మేజర్ బస్తీ, అఫ్జల్‌గంజ్, ప్రాంతాల్లో గంజాయి అమ్మకాలు జరుగుతున్నట్లు సమాచారం అందుకున్న ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సిబ్బంది నిఘా పెట్టారు. గంజాయి విక్రయిస్తున్న ముఠాలోని బాలువాబాయి, కాంబ్లే గలన్‌బాయ్‌ను అరెస్ట్ చేశారు. వారి నుంచి అమ్మకానికి సిద్ధంగా ఉన్న 532 గంజాయి ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ గంజాయి ప్యాకెట్లు 2.40 కిలోలు ఉన్నాయని ఎక్సైజ్ అధికారులు తెలిపారు. గంజాయి సరఫరా, విక్రయాల్లో వీరికి సహకరిస్తున్న ఉపాధ్యాయ రాజు, గజేందర్, రాజేందర్, రాజన్ అలియాస్ ఛోటు, గునేష్, రాగుల్, జిలేబి, గున్‌గున్, శ్రీకర్ వందన, పున్నం, కాంబ్లే ఆకాష్‌లపై కేసులు నమోదు చేశామని చెప్పారు.